ఎంపీ సోదరుడికి ఘన నివాళి

మన్నె వెంకట్‌రాంరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నవాబ్‌పేట, జనవరి 2 : మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి సోదరుడు మన్నె వెంకట్‌రామ్‌రెడ్డికి పలువురు ప్రముఖులు మంగళవారం గురుకుంటలో ఘన నివాళులర్పించారు. ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎంఎస్ఎన్ ఫార్మా అధినేత మన్నె సత్యనారాయణరెడ్డిల సోదరుడు, మాజీ టీటీడీ బోర్డు సభ్యుడు మన్నె జీవన్‌రెడ్డి తండ్రి మన్నె వెంకట్‌రామ్‌రెడ్డి ప్రథమ వర్ధంతిని గురుకుంటలోని వారి స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పి.చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే లు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, వంశీచంద్‌రెడ్డి తదితరులు హాజరై వెంకట్‌రాంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంత య్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నర్సింహులు, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర : విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

దేవరకద్ర, జనవరి 2 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు అదిరోహించాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని లక్ష్మీపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మాజీ ఎమ్మెల్యే విద్యార్థులు, గ్రామాస్తుల కోరిక మేరకు పాఠశాలల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేశారు. అదేవిధంగా గ్రామంలో ఇటీవల గ్రామానికి చెందిన నారాయణరెడ్డి, బాలకిష్టమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని ఇరువురి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్ కృష్ణారెడ్డి, మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు శ్రీకాంత్‌యాదవ్, రాంరెడ్డి, రాములుగౌడ్, మన్యంకొండ ఉన్నారు.

శ్రీకాంత్‌రెడ్డికి పరామర్శ

మూసాపేట, జనవరి 2 : మండలంలోని పోల్కంపల్లి గ్రామ సర్పంచ్ తూము శ్రీకాంత్‌రెడ్డి అనారోగ్య కారణంగా శస్త్రచికిత్స చేయించుకున్నారు. విషయం తెలిసి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

గ్యాస్ వాడకంపై అవగాహన పెంచుకోవాలి

భూత్పూర్, జనవరి 2 : ఇండ్లల్లో మహిళలు గ్యాస్ సిలిండర్‌ను వాడే విధానంపై అవగాహన పెంచుకోవాలని భారత్ గ్యాస్ ఎజెన్సీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలోని చౌరస్తాలో కళాకారులతో ఆట-పాట రూపంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్‌ను ఏ విధంగా వెలిగించాలి, సిలిండర్‌ను వెలుతురులో ఉంచేలా చర్యలు తీసుకోవాలి, గ్యాస్ స్టౌవ్‌ను సిలిండర్ కంటే ఎత్తు ప్రదేశంలో ఉండేలా చూసుకోవాలని సూచించారు. బ్లూ మంట, ఎల్లో కలర్ మంటలను పరిశీలిస్తుండాలని వారు తెలిపారు. వంట పనులు పూర్తయ్యాక వెంటనే రెగ్యూలేటర్‌ను పూర్తిగా ఆఫ్ చేయాలి. కార్యక్రమంలో కంపెనీల వారు, డీలర్లు జగన్నాథ్‌రెడ్డి, పవన్‌కుమార్, ఏజెన్సీ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

22న దివ్యజ్యోతులు వెలిగించాలి

మహబూబ్‌నగర్ అర్బన్, జనవరి 2 : ప్రతి ఇంట్లో దివ్యజ్యోతులు వెలిగించి శ్రీరామనామం జపించాలని బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతకుమార్ అన్నారు. మంగళవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అయోధ్యలో ఈనెల 22వ తేదీన నిర్వహించే శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి అందరూ హాజరుకాలేనందునా ఇంట్లోనే ఐదు దివ్యజ్యోతులను వెలిగించి, ఇప్పటికే పంపిణీ చేసిన రాముడి అక్షింతలను తలపై చల్లుకోవాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నదని విమర్శించారు. వచ్చిన మెదటి రోజునే అన్ని హామీలను అమలు చేస్తామని చెప్పి, వంద రోజుల సమయం తీసుకోవడంలో అంతర్యమేమిటో ప్రజలకు వెల్లడించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మూడు నెలల సమయం కేటాయించి తదుపరి మా కార్యచరణ ప్రకటిస్తామన్నారు. రాబోయే మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నుంచి టికెట్ నాకే వస్తుందని శాంతకుమార్ తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి, మయురినాథ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PASSPORT MISSING

నా క్లయింట్ **సయ్యద్ సాజిద్ అలీ** S/o **సయ్యద్ జలీల్**, సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయ బడింది. మహబూబ్‌నగర్ ఆర్/ఓ తన పాస్‌పోర్ట్ నం. **K2565850**, తేది: **13/02/2012**న జారీ చేయ బడింది. తేది: **25/11/2023**న బ్యిచక్ర వాహనంలో మహబూబ్‌నగర్ నుండి జడ్చర్లకు ప్రయాణిస్తుండగా దారిలో పడిపోయినది, అతను ఎంత ప్రయత్నించినప్పటికీ పాస్‌పోర్ట్ కనుగొనబడలేదు. కావున ఎవరికైనా పాస్‌పోర్ట్ దొరికితే, దయచేసి బిగువ పేర్కొన్న చిరునామాకు తెలియజేయండి.

ఎస్. సజ్జాద్ అహ్మద్, న్యాయవాది
క్లాక్ టవర్, మహబూబ్ నగర్.

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

EMI PLOTS

★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314492

PLOT FOR SALE

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

'డబుల్' ఇండ్లపై విచారణ చేయిస్తాం

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్, జనవరి 2 : మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో అందజేసిన డబుల్‌బెడ్రూం ఇండ్లపై సమగ్ర విచారణ చేయిస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులకు ఇండ్లను కేటాయించేందుకు విచారణ చేయిస్తామన్నారు. సర్వేనెంబర్ 523లో పేదలకు ఇండ్ల పట్టాలను ఇవ్వడం జరిగిందని, మిగిలిన ఇండ్లను కూడా కేటాయించిన అనంతరం మిగతా వారికి అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జర్నలిస్టులకు ఇచ్చిన ప్రతి ఇంటిపై విచారణ చేయాలని అధికారులకు ఇప్పటికే సూచించామన్నారు. అర్హులైన జర్నలిస్టులకు మాత్రమే డబుల్‌బెడ్రూం ఇండ్లు అందాలనే లక్ష్యంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మహబూబ్‌నగర్‌లో ట్రిపుల్‌ఐటీని ఏర్పాటు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించామని, స్థల సేకరణకు సంబంధించి ఇప్పటికే కలెక్టర్‌తో మాట్లాడినటు పేర్కొన్నారు. ఇంజినీరింగ్ కళాశాల పాలమూరు యూనివర్సిటీకి అనుబంధంగా ఉండాలా, జేఎన్‌టీయూ పరిధిలో ఉండాలనేది సమగ్రంగా చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతమున్న జనరల్ దవాఖాన పరిధిని మరింతగా విస్తరించి సూపర్ స్పెషాలిటీగా రూపొందించనున్నట్లు వెల్లడించారు. ఐటీ టవర్‌లో వివిధ కంపెనీలను ఆహ్వానించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, నిరంతరం ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. తన పుట్టిన రోజున ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, బొకేలు, పూలదండలు తీసుకురాకుండా పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు తదితర అవసరాలను తీర్చాలని కోరారు. సమావేశంలో నాయకులు సురేందర్‌రెడ్డి, సిరాజ్ ఖాద్రి, లక్ష్మణ్‌యాదవ్, సుధాకర్‌రెడ్డి, అజ్మత్ అలీ, బెనహర్ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మల్లేపల్లిలో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూర్, జనవరి 2 : పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని మల్లేపల్లిలో ఈజీఎస్ నిధులు రూ.20లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాణిక్యమ్మ అధ్యక్షతన ఏర్పాటుచేసిన గ్రామసభలో మాట్లాడారు. పేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకే ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నదన్నారు. ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేశామని, 100 రోజుల్లో మిగిలిన వాటిని నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. అర్హులైన ప్రతిఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సర్పంచ్ విన్నపం మేరకు గ్రామంలో అంతర్గత రోడ్డు విస్తీర్ణం, బ్రిడ్జి నిర్మాణం, అంగన్‌వాడీ భవనం నిర్మాణ పనులను పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పెద్దపొర్ల, చిన్నపొర్ల, తిప్రాస్‌పల్లి గ్రామాల్లో పర్యటించి గ్రామసభల ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌కుమార్ గౌడ్, తాసీల్దార్ శివ శ్రీనివాస్, ఎంపీడీవో రమేశ్‌కుమార్, సర్పంచులు సుమంగళ, రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మణెమ్మ, జనార్దన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, యజ్ఞేశ్వర్‌రెడ్డి, కతలప్ప, ఉపసర్పంచ్ బాలస్వామి పాల్గొన్నారు.

రసీదులు తీసుకోవాలి..

మక్తల్, జనవరి 2 : ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులకు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని పంచలింగాలలో దరఖాస్తులను స్వీకరించారు.

మహబూబ్‌నగర్‌పెద్దాసుపత్రిలో రోగుల కోసం ఏర్పాటుచేసిన వీ ల్‌చైర్‌లనుసిబ్బంది వారికి ఇష్టం వచ్చిన విధంగావిని యోగించుకుంటున్నారు.ని బంధనలకువిరు ద్ధంగా వాటర్ క్యాన్‌లనువీ ల్‌చైర్‌పైతీ సు కెళ్తున్నారు. ఇలాంటిస మయాల్లోఎవ రికైనా అత్యవసర సమయంలోవీ ల్‌చైర్‌అవ సరమైతే వారి పరిస్థితేంటని దవాఖానలో ప్రజలుచర్చించుకుంటున్నారు. ఇవన్నీ దవాఖానఉ న్నతాధికారులకుతె లిసినా పట్టించుకోవడంలేదనిగుస గుసలువిని పిస్తున్నాయి. – మహబూబ్‌నగర్ ఫొటోగ్రాఫర్, జనవరి 2

ఆధార్ అప్‌డేట్‌కు అవస్థలు

- రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన మహిళలు

ఆధార్ అప్‌డెట్ చేయడంలేదంటూ రాస్తారోకో చేస్తున్న జనం

జడ్చర్లటౌన్, జనవరి 2 : ఆధార్‌సెంటర్‌లో టోకెన్ల విధానాన్ని ప్రవేశపెట్టి రెండు, మూడు రోజులైనా ఆధార్ అప్‌డెట్ చేయటంలేదంటూ మండిపడుతూ మహిళలు మంగళవారం జడ్చర్లలోని ఆధార్‌సెంటర్ వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. సర్వర్ సమస్యను చెబుతూ తమను ఆధార్‌సెంటర్ చుట్టూ తిప్పుతున్నారని ఆరోపించారు. ఆధార్‌సెంటర్ తెరిచే వరకు ఇక్కడి నుంచి కదిలేదిలేదంటూ రోడ్డుపై బైఠాయించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని రాస్తారోకో చేస్తున్న వారితో మాట్లాడి సముదాయించారు. ఆ తర్వాత ఆధార్‌సెంటర్‌ను తెరిపించి ప్రజలను క్యూలో నిల్చొబెట్టారు. వారం రోజులుగా ఆధార్‌కోసం తిరుగుతున్నాం. పట్టణంలోని అన్ని ఆధార్‌సెంటర్లు మూతబడ్డాయి. ఒక్కటే ఆధార్‌సెంటర్ నిర్వహిస్తుండటంతో గంటల తరబడి ఇక్కడొచ్చి పడిగాపులు గాయాల్సి వస్తోంది. దీనిపై అధికారులెవరూ పట్టించుకోకపోవటం లేదని ప్రజలు మండి పడుతున్నారు.

అమ్మ.. నాన్నలకు ప్రేమతో..

పాలరాతితో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల విగ్రహాలు

మూసాపేట(అడ్డాకుల), జనవరి 2 : బతికి ఉన్న తల్లిదండ్రులను పట్టెడు అన్నంపెట్టి మంచిగా చూడాలంటేనే కొంతమంది భారంగా బావించే ఈ రోజుల్లో ఏకంగా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పాలరాతి విగ్రహాలను ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. అడ్డాకుల మండలంలోని రాంచంద్రపూర్ గ్రామానికి చెందిన ఎన్ బాలమ్మ, గంగన్న భార్యా భర్తలు. అయితే వారు కొంత కాలం కిందట మృతి చెందారు. తల్లిందండ్రులపై ప్రేమతో వారి కుమారులు బాలస్వామి, సుబ్రహ్మణ్యం, కృష్ణయ్య, కొండన్న, శాంతయ్యలు రాజస్థాన్ నుంచి పాలరాయితో తల్లిదండ్రుల ప్రతిమలను తయారు చేయించారు. వాటిని తీసుకొచ్చి మంగళవారం వారి వ్యవసాయ భూమిలో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ విషయం తెలిసి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని విగ్రహాలను ఆసక్తిగా చూశారు. తల్లిదండ్రుల విగ్రహాలను ఏర్పాటు చేసిన కుమారులను గ్రామస్తులు అభినందించారు.

5నుంచి ఫతేపూర్ మైసమ్మ బ్రహ్మోత్సవాలు

మైసమ్మ దేవత మూలవిరాట్

నవాబ్‌పేట, జనవరి 2 : మండలంలోని ఫతేపూర్ మైసమ్మ బ్రహ్మోత్సవాలను ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ పాశం కృష్ణయ్య, ఈవో మదనేశ్వర్‌రెడ్డి తెలిపా రు. ఈనెల 5వ తేదీన అమ్మవారికి పసుపు, కుంకుమ పట్టు వస్త్రా లు సమర్పణ, గణపతి పూజ, కలశస్థాపన, ధ్వ జారోహణం, అంకురార్పణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 6న అమ్మవారికి, అభిషేకం అలంకరణ, 7న అలంకరణ, కవచధారణ, 8న రుత్విక్‌వాహనం, మండల దేవతాహ్వానం, చండీహోమం, పూర్ణాహుతి, అఖండ భజన, తెల్లవారుజామున రథోత్సవం, 9న ముఖ్య ఘట్టమైన బోనాలు, శకటోత్సవం కార్యక్రమాలు ఉంటాయని వారు పేర్కొన్నారు. భక్తులు ఎద్ద ఎత్తున తరలివచ్చి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

4న ఉమ్మడి జిల్లా సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపికలు

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 2 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన ఉమ్మడి జిల్లా సాఫ్ట్‌బాల్ అండర్-14 బాలబాలికల జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రమేశ్‌బాబు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9గంటలకు స్టేడియం మైదానంలో ఎంపికలు ఉంటాయని, విద్యార్థులు పాఠశాల బోనఫైడ్, ఆధార్‌కార్డుతో హాజరు కావాలని కోరారు. వివరాలకు 99590220075, 9959016610 నెంబర్లను సంప్రందించాలన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మహబూబ్‌నగర్, జనవరి 2 : ప్రభుత్వ కార్యాలయాల్లో అద్దె వాహనాలను పెట్టుకొని జీవనం సాగిస్తున్న తమకు నెలల తరబడి బిల్లులు రావడం లేదని, వెంటనే ఇచ్చేలా చూడాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి విన్నవించారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో కలిసి వారి సమస్యలను తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో రవి, రమేశ్‌నాయక్, కిశోర్, సాజిద్ తదితరులు ఉన్నారు.

గడువు పొడిగింపు

నారాయణపేట, జనవరి 2 : 2023-24 విద్యా సంవత్సరానికి గానూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు గడువును ఈనెల 31వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కన్యాకుమారి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. http://telangana epass.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు పాలమూరు వాసి ఎంపిక

పాలమూరు/నవాబ్‌పేట, జనవరి 2 : ఢిల్లీలోని ఫరీదాబాద్ డీబీటీ-టీహెచ్‌సీటీ ఆర్‌సీటీ ప్రాంగణంలో ఈనెల 17నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే ఇండియా ఇంటర్నేషనల్ ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా జాతీయస్థాయిలో ఎంపిక చేసిన 300 మంది ఉపాధ్యాయుల్లో పాలమూరు వాసి టీఎన్ శ్రీధర్ రిసోర్స్‌పర్సన్‌గా ఎంపికయ్యారు. నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల పెద్దూరు గ్రామానికి చెందిన శ్రీదర్ నవాబ్‌పేట మండలం యన్మన్‌గండ్ల ప్రభు త్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, హెచ్ఎం వనజ, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

పెట్రోల్‌బంకులకు క్యూ కట్టిన వాహనదారులు

నారాయణపేట, జనవరి 2 : ట్రక్కు డ్రైవర్ల నిరసనతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పెట్రోల్ పంపుల వద్ద వాహనదారులు పెద్ద ఎత్తున క్యూ కట్టారు. అందులో భాగంగా జిల్లా కేంద్రంలోని ఐదు పెట్రోల్ బంకుల వద్ద కూడా వాహనదారులు క్యూ కట్టారు.

జాగ్రత్తలు పాటించాలి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జనవరి 2 : జిల్లా ఎస్పీ కార్యాలయంలోని పరేడ్ మైదానంలో జిల్లా పోలీసు అధికారులతో కలిసి ఎస్పీ హర్షవర్ధన్ నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర ముఖ్యమన్నారు. ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లో పనితోపాటు ఆరోగ్యంపై కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రాములు, సురేశ్‌కుమార్ ఉన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు

భూత్పూర్/దేవరకద్ర, జనవరి 2 : పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయం నుంచి భజన మండలి, మాతృమండలి సభ్యులు అయోధ్య అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. అలాగే దేవరకద్రలో అయోధ్య అక్షింతలను శోభాయాత్రగా ఊరేగించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి అక్షింతలను, కరపత్రాలను పంపిణీ చేశారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష

మరికల్ : పస్పులలో ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

మరికల్, జనవరి 2 : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం మండలంలోని పస్పులలో ప్రజాపాలన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవాలని, అవసరమైన దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పల్లెగడ్డ, వెంకటాపూర్, అప్పంపల్లి, ఇబ్రహీంపట్నం, బుడ్డెగానితండాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా, వెంకటాపూర్‌లో ప్రజాపాలన వేదికను సుందరంగా రూపొందించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సునీత, డీటీ లతారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీవో పావని, ఏవో శివకుమార్, ఆర్ఐలు సుధాకర్‌రెడ్డి, శ్రీశైలం, సర్పంచులు ఆంజనేయులు, కళావతమ్మ, తిరుపతిరెడ్డి, సుజాత, రాములునాయక్, ఎంపీటీసీ జయమ్మ పాల్గొన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ మండలం కంసాన్‌పల్లి, పాతపల్లి, మందిపల్లితండా, తోళ్లగుట్టతండా, కొండ్రోనిపల్లి గ్రామాల్లో మంగళవారం అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కంసాన్‌పల్లిలో కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సింధూజ, నోడల్ అధికారి సుధాకర్, ఎంపీడీవో ఉన్నారు.

నారాయణపేట మండలంలో..

నారాయణపేట రూరల్, జనవరి 2 : నారాయణపేట మండలంలోని శేర్నపల్లి, అప్పిరెడ్డిపల్లి, అభంగాపూర్, చిన్నజట్రం, మేకహనుమాన్ తండా, ఊటకుంటతండాల్లో మంగళవారం ఎంపీడీవో వెంకటయ్య అధ్యక్షతన ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నజట్రంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ శ్రీహర్ష పరిశీలించారు.

మక్తల్‌లో..

మక్తల్ టౌన్, జనవరి 2 : మక్తల్ మండలం గుడిగండ్లలో మంగళవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. అలాగే నారాయణపేట మండలం చిన్నజట్రం, ధన్వాడ మండలంలోని కంసాన్‌పల్లి, మరికల్ మండలంలోని పస్పుల, అప్పంపల్లిలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. మక్తల్ మండలంలో 2,150 దరఖాస్తు రాగా, రేషన్ కార్డుల కోసం 600 మంది దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమాల్లో నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాల ప్రత్యేకాధికారులు జాన్ సుధాకర్, రాణా ప్రతాప్ పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్, జనవరి 2 : ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించాలని అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధికారులను ఆదేశించారు. మండలంలోని ఉడిత్యాలలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని మంగళవారం ఆయన సందర్శించి సంబంధిత అధికారులతో దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మండలంలోని పెద్దబాయితండాలో తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి దరఖాస్తులను స్వీకరించారు.

దామరగిద్దలో..

దామరగిద్ద, జనవరి 2 : ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆరు గ్యారెంటీల దరఖాస్తుల ప్రక్రియ చేపట్టాలని అదనపు కలెక్టర్ మయాంక్‌మిట్టల్ అన్నారు. మంగళవారం మండలంలోని సజనాపూర్‌లో ప్రజాపాలన దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించి రసీదులు అందజేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసి ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం, మరుగుదొడ్లు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో వీఆర్ఏ గోపాల్ పాల్గొన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్లటౌన్, జనవరి 2 : మున్సిపాలిటీ పరిధిలోని 15, 16, 17,18వ వార్డుల్లో మంగళవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మహమూద్‌షేక్ పర్యవేక్షణలో మున్సిపల్ సిబ్బంది ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణ కేంద్రాల వద్ద కాంగ్రెస్ నాయకుల హడావిడి కనిపించింది.

రాజాపూర్‌లో..

రాజాపూర్, జనవరి 2 : ప్రజాపాలన కార్యక్రమంలో